విద్యారంగ అభివృద్ధికి పాటుపడాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 25 : ఉపాధ్యాయులు విద్యారంగ అభివృద్ధికి పాటుపడాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల అభినందన సమావేశం జరిగింది. హాజరైన డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పూర్తిగా పేద వారని, వారికి సరైన విద్య అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులకు ఉత్తమ బోధన చేస్తూ మంచి ఫలితాలను తీసుకురావాలన్నారు. ఉద్యోగోన్నతులు పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. సద్దోజు కవిత, శ్రీశైలం, మైస శ్రీనివాసులు, విష్ణువర్ధన్, ఉపేందర్, అంజయ్య, రాజు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో డీఈవో రామారావు

డోర్నకల్ రైల్వే హాస్పిటల్ సందర్శన

డాక్టర్‌ను సన్మానించిన మజ్దూర్ యూనియన్ నాయకులు

డోర్నకల్, జూన్ 25: డోర్నకల్ రైల్వే హాస్పిటల్‌ను మజ్దూర్ యూనియన్ డోర్నకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో డివిజనల్ ప్రెసిడెంట్ ఖాజాబాబా మంగళవారం సందర్శించారు. పలు సమస్యలను డీఎంవో డాక్టర్ సునీల్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. రైల్వే ఉద్యోగులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న సునీల్ నాయక్‌ను సన్మానించారు. హాస్పిటల్‌లో మెరుగైన వసతులు కల్పించాలని ల్యాబ్, ఎక్స్ రే, సౌకర్యాలతోపాటు ఖమ్మం, మహబూబాబాద్‌లో పలు ప్రైవేట్ హాస్పిటళ్లకు రెఫరల్ సౌకర్యం కల్పించేలా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కోరారు. మజ్దూర్ యూనియన్ చైర్మన్ చరణ్‌నాయక్, సెక్రటరీ అంజి యాదవ్, సత్యనారాయణ, సుందర్, బాలాజీ, రమేశ్‌తోపాటు ఫార్మసిస్ట్ దిలీప్ పాల్గొన్నారు.

సునీల్‌నాయక్‌ను సన్మానిస్తున్న మజ్దూర్ యూనియన్ నాయకులు

అనారోగ్యంతో మున్సిపల్ కార్మికుడు మృతి

తొర్రూరు, జూన్ 25: మున్సిపల్ కార్మికుడు బూడిద శీను అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. మృతదేహంపై మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి పూలమాల ఉంచి నివాళులర్పించారు. మున్సిపాలిటీ నుంచి దహన సంస్కారాల ఖర్చులకు రూ.10వేలు అందజేశారు. వార్డు కౌన్సిలర్లు భూసాని రాము, కొలుపుల శంకర్, దొంగది రేవతి శంకర్, ధారావత్ సునీత జైసింగ్, పేర్ల యమున పాల్గొన్నారు. కాగా మృతదేహంపై సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్, మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్ పూలమాల ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వెంకట్రాంనర్సయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ జమ్ముల శ్రీనివాస్, మోతె శంకర్, వెంకన్న, ప్రశాంత్, యాకయ్య, సూరి పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, మాజీ ఎంపీటీసీ మంగళపల్లి ఆశయ్య నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, పాలక మండలి సభ్యులు

డోర్నకల్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బాధ్యతల స్వీకరణ

డోర్నకల్, జూన్ 25: చర్ల, వెంకటాపురంలో సివిల్ కానిస్టేబుల్‌గా పనిచేసిన నలమద వీరేశ్ డోర్నకల్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్‌గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వీరేశ్ 2020 సంవత్సరంలో చర్ల, వెంకటాపురంలో ఏడాది పాటు సివిల్ కానిస్టేబుల్‌గా పనిచేశారు. మొదటి పోస్టింగ్‌లోనే డోర్నకల్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఫైర్ స్టేషన్ సిబ్బంది చంద్రమౌళి, రాజేశ్వర్, సంపత్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న వీరేశ్

12క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

గార్ల, జూన్ 25: అక్రమంగా నిల్వ ఉన్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఎస్సై జీనత్‌కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. మర్రిగూడెం సరిహద్దు తండా వద్ద నిల్వ ఉన్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. నిల్వ చేసిన కారేపల్లి మండలం మేకల తండాకు చెందిన భూక్యా రమేశ్, మలాత్ రమేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. 12 క్వింటాళ్ల బియ్యాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

అర్హులకే రైతు భరోసా అమలు చేయాలి

రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పలువురు రైతుల అభిప్రాయం

మహబూబాబాద్ (నమస్తే తెలంగాణ)/ నర్సింహులపేట, జూన్ 25: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన రైతులకే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని, కౌలు రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేసి ఆదుకోవాలని రైతులు అభిప్రాయపడ్డారు. మంగళవారం మహబూబాబాద్ మండలం ఏటిగడ్డ తండా, నర్సింహులపేట మండల కేంద్రంలోని రైతు వేదికల్లో రైతునేస్తం పేరుతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను తెలియజేశారు.

ఏటిగడ్డ తండా రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్

నర్సింహులపేట: రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు, వ్యవసాధికారులు

ఐదెకరాల్లోపు రైతుబంధు ఇవ్వాలి

ఐదెకరాల లోపు ఉన్న రైతులకు రైతుబంధు ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వారికి కూడా రైతు బంధు పథకం అమలు చేయాలి. కొన్ని ప్రాంతాల్లో బీడు భూములు, గుట్టలు, ప్లాట్లు చేసిన భూములకు రైతుబంధు నిలిపివేయాలి. ముందుగా మాకు రుణమాఫీ చేస్తే ఎంతో సంతోషపడతాం.

– భూక్య రాంధాన్, సోమలతండా, మహబూబాబాద్

పదెకరాల వరకు అందించాలి

నర్సింహులపేట: రేషన్ కార్డుతో సంబంధం లేకుండా 10 ఎకరాల వరకు రైతు భరోసా అందించాలి. వానకాలం పంటల సాగు ప్రారంభమైంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఇవ్వాలి. ఆరోగ్య సదుపాయం కోసం హెల్త్ కార్డ్ అందించాలి. వ్యవసాయ పనులు చేస్తూ పాము, తేలు కాటు, కరెంట్ షాక్‌కు గురయ్యే ప్రమాదం ఉన్నందున రైతులకు ఉచిత వైద్యం అందించాలి.

– అల్యాల నవీన్‌కుమార్, నర్సింహులపేట

రైతులందరికీ భరోసా కల్పించాలి

మహబూబాబాద్ రూరల్: రైతులందరికీ భరోసా కల్పించాలి. గత ప్రభుత్వం సకాలంలో రైతులకు రైతుబంధు కింద పెట్టుబడి సాయం అందించింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆలస్యం చేయకుండా రైతుభరోసా ఇవ్వాలి. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా పెట్టుబడి సాయం అందించింది. ఇప్పుడు అధికారంలో ఉన్నవారు మాత్రం 5ఎకరాలకు ఇస్తాం.. పదెకరాల వరకు ఇస్తామని ఆలస్యం చేస్తున్రు. వెంటనే రైతుభరోసా విధి విధానాలు ప్రకటించి రైతును సకాలంలో ఆదుకోవాలి.

– బానోత్ నవీన్, రైతు, దామ్యతండా

రూ.15వేల చొప్పున త్వరగా వేయాలి

నర్సింహులపేట: వ్యవసాయ పనులు ప్రారంభమై నెల రోజులు గడుస్తోంది. ఇప్పటికే పత్తి విత్తనాలు పెట్టినం. వరి నారు పోసుకున్నం. వ్యవసాయ పనులు ఇంకా షురువయ్యాయి. ఇప్పటికే వాన లేక ఇబ్బందులు పడుతున్నం. ప్రభుత్వం త్వరగా రైతు భరోసారూ.15వేల చొప్పున అందించాలి. రుణామాఫీ ఒకసారి రూ.2లక్షలు మాఫీ చేసి, మళ్లా బ్యాంకులో రుణం ఇచ్చేలా చూడాలి.

– దడిగాల రామ్మూర్తి, రామన్నగూడెం

ఆటోను ఢీకొట్టిన కారు

- డ్రైవర్ అక్కడికక్కడే మృతి
- కాచికల్ శివారులో ప్రమాదం

నెల్లికుదురు, జూన్ 25: ఆటోను కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఆటోడ్రైవర్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్సై కె.క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. తొర్రూరు మండలం చింతలపల్లికి చెందిన హనుమాండ్ల సుధాకర్‌రెడ్డి తొర్రూరులోని అమ్మల్ బ్రెడ్ కంపెనీలో పనిచేస్తూ రోజూ బ్రెడ్ ప్యాకెట్లను గ్రామాల్లోని షాపుల్లో అమ్ముతూ జీవిస్తున్నాడు. మంగళవారం తన ఆటోలో బ్రెడ్ ప్యాకెట్లు నింపుకుని మండలంలోని వివిధ షాపుల్లో అమ్మేందుకు బయల్దేరాడు. కాచికల్ శివారు ఆకేరువాగు బ్రిడ్జి ఆనుకుని ఉన్న ముత్యాలు ఇటుకబట్టీ సమీపంలో వెనుక నుంచి ఓ కారు వేగంగా ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోడ్రైవర్ సుధాకర్‌రెడ్డి ఎగిరి కొంతదూరంలో పడగా తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య హనుమాండ్ల సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, పోస్ట్‌మార్టం కోసం మృతదేహాన్ని మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పత్తిపాక రోడ్డు పనుల్లో వేగం పెంచాలి

మహబూబాబాద్, జూన్ 25 : పత్తిపాక రోడ్డు నిర్మాణ పనులను అధికారులు, కాంట్రాక్టర్లు వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం నెహ్రూసెంటర్ నుంచి మంగల్‌కాలనీ వరకు సాగుతున్న రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిపాక రోడ్డు నిర్మాణ పనులకు ఎన్నికల ముందే అనుమతులు ఇచ్చామని, అధికారులు, కాంట్రాక్టర్లు జాప్యం చేయడం సరికాదన్నారు. ప్రజలు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నందున పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. రోడ్డు పక్కన అవసరమైన చోట విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ అధికారులు కృషి చేయాలన్నారు. రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు సైతం తమవంతు సహకారం అందించాలని కోరారు. అంతకు ముందు 19వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఏఈ సురేశ్, డొలాగర్ శంకర్, అంబాల శివకుమార్, చిదిరాల శరత్, జగన్, కమలాకర్ పాల్గొన్నారు.

రైతులకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలి

రిజిష్టర్లను పరిశీలిస్తున్న ఏవో

దంతాలపల్లి, జూన్ 25: విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేసిన రైతులకు దుకాణదారులు రసీదు తప్పనిసరిగా అందజేయాలని మండల ఇన్‌చార్జి వ్యవసాయ అధికారి మంజుఖాన్ తెలిపారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్, విత్తనాల దుకాణాలను మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. పలు రిజిష్టర్లను పరిశీలించి విత్తనాల అమ్మకాల్లో వ్యాపారులకు పలు సూచనలు అందించారు. రైతులు కొనుగోలు చేసిన వివరాలను రిజిస్టర్‌లో నిర్వహించాలని తెలిపారు. నకిలీ విత్తాలు విక్రయిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏఈవో దీక్షిత్‌కుమార్ పాల్గొన్నారు.

నిరుపేదలకు రేషన్‌కార్డులను అందించాలి

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న పీవోడబ్ల్యూ, పీవైఎల్ నాయకులు

మహబూబాబాద్, జూన్ 25: నిరుపేదలకు రేషన్‌కార్టులు ఇవ్వాలని, ఇతర పలు డిమాండ్లతో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట జిల్లా యువజన సంఘం (పీవైఎల్), ప్రగతిశీల మహిళా సంఘం (పీడబ్ల్యూవో) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మహబూబాబాద్ డిప్యూటీ తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు సామ పాపయ్య, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సామ రజిత మాట్లాడుతూ రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గృహలక్ష్మి, గృహజ్యోతి పథకాలను అమలుకు ముందు రేషన్‌కార్డులను జారీ చేయాలని కోరారు. రేషన్‌కార్డులు లేక ఎంతోమంది అర్హులు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డుల జారీలో జాప్యం చేస్తే నిరసన, ధర్నాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. తెలబోయిన కృష్ణ, గువ్వ శ్రీను, కంటుకూరి శ్రీను, కల్యాణ్‌రామ్, పట్టాభి మల్లేశం, కల్యాణి, కల్పన, మునిత, సరిత, ఉపేందర్ పాల్గొన్నారు.

కూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

దంతాలపల్లి, జూన్ 25: వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతనాన్ని అందించాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ప్రతి వ్యవసాయ కార్మికుడి కుటుంబానికి రూ.12వేల సహాయ పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో కూలీలకు 300రోజులు పనులు కల్పిస్తూ రోజూ రూ.600 కూలి ఇవ్వాలని కోరారు. డివిజన్ కార్యదర్శి సిగ్గం యాకయ్య, ఉప్పలయ్య, నాగయ్య, వెంకన్న, లింగయ్య, ప్రవీణ్, శ్రీను పాల్గొన్నారు.

అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

కేసముద్రం, జూన్ 25: మండలంలో అనుమతి లేని పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామగోని శ్రావణ్ కోరారు. అనుమతి లేని పాఠశాలలను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం పాఠశాల శ్రీచైతన్య పాఠశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. శ్రీ వివేకనంద పాఠశాల పేరుతో గుర్తింపు పొంది శ్రీచైతన్య పాఠశాలను నడుపుతూ మోసం చేస్తున్నారని తెలిపారు. మున్నా గణేశ్, అనిల్, ఉప్పల శ్రీను, అనిల్, నవీన్, ఉమంత్ ఉన్నారు.

పరిశుభ్రతపై దృష్టి సారించాలి

కిచెన్‌ను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ కళావతిబాయి

కురవి, జూన్ 25: పాఠశాల, కళాశాలలోని పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్యాధికారిని డాక్టర్ కళావతిబాయి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ అంబరీష, కురవి పీహెచ్‌సీ వైద్యాధికారి విరాజిత, సీహెచ్‌ఓ కృష్ణార్జున, ఎస్‌వీఓ శ్రీనివాస్, హెచ్‌ఈఓ గౌసుద్దీన్ పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

తండ్రి అంత్యక్రియలు చేస్తున్న తన్విశ్రీ

కురవి, జూన్ 25: తండ్రికి కూతురు తలకొరివి పెట్టిన ఘటన మంగళవారం మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సంగెం ఉపేందర్(42) సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడికి భార్య అనూష, ఒక్కతే కుమార్తె తన్విశ్రీ ఉన్నారు. 9వ తరగతి చదువుతున్న ఆమె సంప్రదాయబద్ధంగా తండ్రి చితికి నిప్పంటించింది.

సేవాలాల్ సేన జిల్లా కన్వీనర్‌గా నందులాల్ నాయక్

మహబూబాబాద్ రూరల్, జూన్ 25 : సేవాలాల్ సేన మానుకోట జిల్లా కన్వీనర్‌గా పట్టణ శివారు శనిగపురానికి చెందిన గుగులోత్ నందులాల్‌నాయక్ నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవనాయక్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ధరావత్ వెంకన్న, మోతీలాల్‌నాయక్, రాంబాబు, సురేశ్, దిలీప్ పాల్గొన్నారు.

గుండెపోటుతో సొసైటీ డైరెక్టర్ మృతి

సత్య నారాయణ (ఫైల్)

గార్ల, జూన్ 25: గుండెపోటుతో సొసైటీ డైరెక్టర్ మృతిచెందిన ఘటన రాంపురంలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ పతంగి సత్యనారాయణ(78) మంగళవారం గుండెపోటుతో మృతిచెందాడు. 20 ఏళ్లుగా పలు పార్టీల్లో పనిచేశాడు. పలువురు రాజకీయ నాయకులు మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

డోర్నకల్, జూన్ 25: కేజీబీవీలో పరిశుభ్రత పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సద్విజ అన్నారు. మంగళవారం డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని రాజుతండా కేజీబీవీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. వంట గదిలో పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. వైద్య శిబిరం నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. సీహెచ్‌వో వీరబాబు, సూపర్‌వైజర్ ప్రమీల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీల్లో రిజిస్టర్ల పరిశీలన

దంతాలపల్లి, జూన్ 25: మండలంలోని గున్నెపల్లి, వాల్యతండా గ్రామ పంచాయతీల్లో డీఆర్‌డీఏ కార్యాలయ అంబుడ్స్‌మన్ అధికారి ఉపాధి హామీ రిజిస్టర్లను మంగళవారం పరిశీలించారు. ఉపాధి పనులకు ఉన్న ఏడు రకాల రిజిస్టర్లను చూశారు. నర్సరీల్లో మొక్కల పెంపకం వివరాలను తెలుసుకున్నారు. టీఏ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శులు హరి, శ్రీకాంత్, సిబ్బంది హారిక, విజయ, జగన్ పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ సెక్రటరీ వెంకటేశంకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల అసోసియేషన్ ప్రతినిధులు

జీరో సర్వీస్‌తో కూడిన బదిలీలు చేపట్టాలి

తొర్రూరు, జూన్ 25: అధ్యాపకులకు జీరో సర్వీస్‌తో కూడిన బదిలీలు చేపట్టాలని ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బరిగెల నారాయణ కోరారు. ఈ మేరకు తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, ఎస్సీ, ఎస్టీ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యా విభాగం కార్యాలయంలో ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశంకు వినతిపత్రం అందజేసి అధ్యాపకుల సమస్యలను సెక్రటరీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబాలకు దూరంగా ఏళ్లుగా అధ్యాపకులు ఒకే ప్రాంతంలో పనిచేస్తున్నారని, వారికి బదిలీ సౌకర్యం కల్పించాలన్నారు. పలువురు అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాలకు ప్రయాణించడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటి రవి, అసోసియేట్ ప్రెసిడెంట్ విష్ణు , ప్రతినిధులు రాజు, వినోద్ పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

కేసముద్రం, జూన్ 25: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల నిర్మాణ బాధ్యుడు గుణిగంటి రాజన్న అన్నారు. మండల కేంద్రంలోని మంగళవారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పింఛన్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు కావస్తున్నా పెంచలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ నాయకులు గొడిశాల వెంకన్న, మోడెం వెంకటేశ్వర్లు, మార్తినేని పాపారావు, తాడబోయిన శ్రీశైలం, బొబ్బాల యాకుబ్‌రెడ్డి, సావిత్ర, ఉప్పలయ్య, శ్రీను ఉన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర అందించాలి

కేసముద్రం, జూన్ 25: పంటలకు గిట్టుబాటు ధర అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు భట్టు నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, నాసిరకం విత్తనాలు విక్రయించే డీలర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించినట్లుగా అన్ని పంటలకు గిట్టుబాటు ధర అందించాలని కోరారు. కార్యక్రమంలో బట్ట మేకల రాజు, మిట్టగడుపుల వెంకన్న, బండి రాజు, కిషన్ ఉన్నారు.

ఇంటింటికీ పనస మొక్కల పంపిణీ

కేసముద్రం, జూన్ 25: మండలంలోని నర్సింహులగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొడిపాక రమేశ్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికీ పనస మొక్కలను పంపిణీ చేశారు. గ్రామంలోని ఇళ్ల ఆవరణలో పండ్ల మొక్కలు పెంచాలనే ఉద్దేశంతో ఈ మొక్కలను అందించినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయుడు పెరుమాండ్ల ప్రభాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, YARA LINGA MURTHY, S/o. Y.SAMBAIAH (Old Name), R/o. H.No. 5-12, Ramakrishnapur Village, Nadikuda Mandal, Hanumakonda Dist. T.G., 506391, That have changed my name to YARA LINGA REDDY, S/o. YARA SAMMI REDDY (New Name). NTW-403

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పెద్దవంగర, జూన్ 25: మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నాబార్డు సహకారంతో లక్ష్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు మిల్లెట్స్‌పై శిక్షణ, తయారీలో నైపుణ్యం కనబరిచిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. మహిళలు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళా సంఘాలు అన్ని విధాలా వ్యాపారాల్లో చైతన్యం ఎంతో ముఖ్యమన్నారు. మిల్లెట్స్ తయారీతోపాటు స్థానికంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని మహిళలకు సూచించారు. నాబార్డు ఏజీఎం చంద్రశేఖర్, ఎంపీపీ సబిత, ఎంపీడీవో వేణుమాధవ్, వైస్ ఎంపీపీ కల్పనయాదవ్, ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉండొద్దు

తొర్రూరు: నియోజకవర్గంలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం తొర్రూరులోని క్యాంప్ కార్యాలయంలో మహబూబాబాద్, జనగామ జిల్లాకు చెందిన పాలకుర్తి నియోజకవర్గ పరిధ